క్లుప్తంగా

పుస్తకాల పంపిణీ

వాజేడు: వాజేడు ఉన్నత పాఠశాల విద్యార్థులకు దుర్గం మల్లయ్య, వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు దుర్గం సూరయ్య శనివారం పుస్తకాలను పంపిణీ చేశారు. 155 మంది విద్యార్థులకు ఆంగ్ల నోట్ పుసకాలు, ఆంగ్ల వ్యాకరన పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ దుర్గం సూరయ్య రిటైర్ అయినప్పటికీ సామాజిక సేవ చేస్తున్నట్లు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఆనందరావు, స్వరూప్‌సింగ్ తదితరులు ఉన్నారు.

బంద్ సంపూర్ణం



కాళేశ్వరం: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా మహదేవపూర్‌లో శనివారం హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. వ్యాపారస్తులు, హోటళ్లు, పాఠశాలలు, కాలేజీల యాజమాన్యాలు స్వచ్ఛందంగా బంద్‌ను పాటించారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, మనోజ్, ఐలయ్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

21న కార్మికుల ధర్నా

కాళేశ్వరం: రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సీఐటీయూ పిలుపు మేరకు ఈనెల 21న హైదరాబాద్‌లోని విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికులు అన్నారు. మహదేవపూర్ మండల కేంద్రంలో శనివారం వారు మాట్లాడుతూ.. ధర్నాకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి ధర్నా చేస్తున్నట్లు పేర్కొన్నారు.

అనారోగ్యంతో ఒకరి మృతి

మహాముత్తారం: అనారోగ్యంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. మండల కేంద్రంలోని ఉపాధిహామీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న పుట్టల రమేశ్ (35) రెండు రోజుల క్రితం బీపీ పెరిగి కిందపడటంతో కుటుంబసభ్యులు ముందుగా జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యంకోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. కాగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడికి భార్యతోపాటు కూతురు ఉన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి..

మల్హర్: గడ్డి మందు తాగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని పాత రుద్రారం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. కొయ్యూరు ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం పాత రుద్రారం గ్రామానికి చెందిన రాజేందర్ (42) కొడుకుకు ప్రమాదం జరగడంతో రెండు నెలల క్రితం ఆపరేషన్ చేశారు. అయిన కూడా కూమారుడి ఆరోగ్యం బాగు కాలేదు. ఆపరేషనుకు అప్పులు సైతం చేశాడు. కుమారుడి ఆరోగ్యం బాగు కాకపోవడంతో మనస్థాపం చెందిన రాజేందర్ జీవితంపై విరక్తి చెంది ఈనెల 15న గడ్డి మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు హనమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో శనివారం మృతి చెందినట్లు ఎస్సై తెలియజేశారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి



గోవిందరావుపేట: నిరసన తెలుపుతున్న ఆస్పత్రి సిబ్బంది



ములుగు రూరల్: నిరసన తెలుపుతున్న ఏబీవీపీ నాయకులు

● జిల్లా వ్యాప్తంగా వైద్యుల నిరసన

మంగపేట: మండలంలోని పలు పీహెచ్‌సీలలో శనివారం ఉదయం నుంచి ఓపీ సేవలను నిలిచిపోయాయి. కోల్‌కతాలో డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఘటనను నిరసిస్తు శనివారం ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఓపీ వైద్య సేవలు నిలిపి వేయాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) పిలుపు మేరకు సిబ్బంది వైద్య సేవలు నిలిపివేసి జిల్లాకేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అత్యవసర వైద్యం అందించేందుకు మంగపేట పీహెచ్‌సీలో చెరుపల్లి పల్లె దవాఖాన వైద్యాధికారి తరుణ్ విధులు నిర్వహించారు.

గోవిందరావుపేట: కోలకత్తాలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచార, హత్య ఘటనకు వ్యతిరేకంగా శనివారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది వైద్య సేవలను నిలిపి వేసి నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. గోవిందరావుపేట ప్రాథమిక ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): కోలకత్తలో వైద్య విద్యార్థినిపై లైంగిక దాడి చేసి హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ.. శనివారం మండల కేంద్రంలో మెడికల్ షాపు యూనియన్, ప్రభుత్వ వైద్యులు, సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్అండ్‌బీ అతిథి గృహం సమీపంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సూర్యతేజ, మెడికల్ షాపు



వెంకటాపురం(కె): రోడ్డుపై నిరసన చేస్తున్న వైద్య సిబ్బంది

యూనియన్ నాయకులు పూర్ణచంద్రరావ్, జయసింహ, రాంబాబు, కోటేశ్వరావు, అరుణ్ ఉన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

ములుగు రూరల్: పశ్చిమ బెంగాల్‌లో వైద్యురాలిపై అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మమన్‌యాదవ్ అన్నారు. అత్యాచారానికి నిరసనగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జి దిష్టిబొమ్మను శనివారం జాతీయ రహదారిపై దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు, ఆరాచాకాలకు నిరసనగా వారం రోజులుగా ఆందోళనలు చేస్తున్న పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. మెడికల్ కళాశాల ఎదుట నిరసన తెలుపుతున్న వైద్యులపై టీఎంసీ పార్టీ గుండాలు దాడి చేయడం, కళాశాలను



మంగపేట: అత్యవసర సేవలు అందిస్తున్న వైద్యాధికారి తరుణ్

ధ్వంసం చేయడమేంటని ప్రశ్నించారు. ఆధారాలను లేకుండా చేసి ఆత్మహత్యగా చిత్రికరించే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో వరంగల్ విభాగ్ కన్వీనర్ రోహిత్, గాంధీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



వాజేడు: మాట్లాడుతున్న ఎస్సై కృష్ణప్రసాద్

వాజేడు: ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో శనివారం యాంటీ డ్రగ్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గ్రామస్తులతో మాట్లాడుతూ.. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడుదామని అన్నారు. మత్తు పదార్థాల గురించి తెలిస్తే 87126 70120 నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం డ్రగ్స్ సమాచారం 'మాకు-నగదు బహుమతి మీకు' పోస్టర్లను ఆవిష్కరించారు. పోలీసులు గోడలకు కరపత్రాలను అతికించారు.

ఏటూరునాగారం: మావోయిస్టుల ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై తాజొద్దీన్ తెలిపారు. శనివారం మండలంలోని చింతలమోరి గొత్తికోయగూడాన్ని ఎస్సై సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. మాదకద్రవ్యాలను ఎవరూ కూడా ఉపయోగించరాదన్నారు. ఎవరైనా విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. మత్తు పదార్థాలకు బానిస కావొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఏటూరునాగారం: అవగాహన కల్పిస్తున్న ఎస్సై తాజొద్దీన్

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

వాజేడు: గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చని వెంకటాపురం(కె) సీఐ బండారి కుమార్ అన్నారు. మండల పరిధిలోని మొరుమూరు గ్రామంలో శనివారం ఎస్సై రుద్రారపు హరీశ్‌తో కలిసి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సీఐ మాట్లాడుతూ.. ఒక్క సీసీ కెమెరా పది మంది పోలీసులతో సమానమన్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా నేరాల సంఖ్యను తగ్గించవచ్చన్నారు. గ్రామస్తులు ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలన్నారు.



మాట్లాడుతున్న సీఐ బండారి కుమార్

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి



చిన్నబోయిపల్లి రహదారిపై ధర్నా చేస్తున్న రైతులు

ఏటూరునాగారం: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిన రూ.రెండు లక్షల రుణమాఫీని ఎలాంటి షరతులు విధించకుండా చేయాలని రైతు సంఘం నాయకులు వడకాపురం సారయ్య, యాకుబ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మండలంలోని చిన్నబోయినపల్లిలో 163 జాతీయ రహదారిపై రైతులు ధర్నా నిర్వహించారు. రూ.రెండు లక్షల రుణమాఫీ పైన ఉన్న అప్పును ముందుగా బ్యాంకుకి చెల్లిస్తే రుణమాఫీ వర్తిస్తుందని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారన్నారు. ప్రస్తుతం పెట్టుబడి సమయంలో రైతులు పెట్టుబడుల కోసం నానాతంటాలు పడుతున్నారని ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎలకపల్లిశ్రీను, ఎస్‌కేపాషా, తాజొద్దీన్ నూర్జాన్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రొజెక్టర్ వితరణ

ములుగు రూరల్: మండలంలోని మాన్‌సింగ్‌తండా ప్రభుత్వ పాఠశాలకు ప్రొజెక్టర్‌ను దాతలు బానోత్ రవీందర్, నూనావత్ సూర్య, వీక్షిత్‌రెడ్డిలు మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం అందజేశారు. అలాగే విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్టేషనరిని మై ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం సింగిలి స్వప్న మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు తిరుపతి, ఉపాధ్యాయులు కృష్ణకుమారి, మోహన్, శేఖర్, సీఆర్పీ తిరుమల, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పాఠశాలకు ప్రొజెక్టర్ అందజేస్తున్న దాతలు

నేటి తరానికి సర్వాయి పాపన్న ఆదర్శం



ఎస్‌ఎస్ తాడ్వాయి: పాపన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు



ములుగు రూరల్: పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

ఎస్‌ఎస్‌తాడ్వాయి: సర్దార్ సర్వాయి పాపన్నను జీవితాన్ని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పులి చిన్న నర్సయ్య గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని కాటాపూర్‌లో కల్లుగీత కార్మికుల సంఘం ఆధ్వర్యంలో గడ్డం శ్రీధర్ అధ్యక్షతన సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు పులి నర్సయ్య ముఖ్య అతిథిగా హాజరై పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కల్లుగీత కార్మిక జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పని చేసిన మహానీయుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. గీత కార్మికులకు ప్రతి సొసైటీకి పది ఎకరాల భూమి ప్రభుత్వం కొనుగోలు చేసి ఇవ్వాలన్నారు. తాటి చెట్టుపై నుంచి పడి మృతి చెందిన కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని డిమాండ్ చేశారు. తక్షణ సాయం కింద రూ.50వేలు ఇవ్వాలన్నారు. గీత కార్మికులకు రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులి నర్సయ్య, సీనియర్ నాయకుడు బెల్లంకొండ రోశయ్య, నాయకులు పాలకుర్తి మధు, గండు సదయ్య, పులి రవిగౌడ్, రంగు సత్యానారాయణ, రంగు లాలయ్య, గడ్డం రాములు, తడక హరీష్, బెల్లకొండ నరేష్, పాలకుర్తి బాబు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

ములుగు రూరల్: సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాల్లో భాగంగా రుద్రబోయిన రవికుమార్ జ్ఞాపకార్థం ఏరియా ఆస్పత్రి రోగులకు కల్లుగీతా కార్మిక సంఘం ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ మేరకు శనివారం బీసీ సంక్షేమశాఖ అధికారి రవీందర్‌రెడ్డి, ఆస్పత్రి సూపరింటెండెంట్ చేతుల మీదుగా రోగులకు పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవిగౌడ్ మాట్లాడుతూ.. పాపన్న అణగారిన వర్గాల అభ్యున్నతికి పోరాడిన మహోన్నత వ్యక్తి ఆయన అని అన్నారు. పాపన్న జీవిత చరిత్రను పాఠ్యంశ పుస్తకాలలో చేర్చాలని , ట్యాంక్ బండ్‌పై విగ్రహం ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, కుమార్‌గౌడ్, అశోక్, మల్లేష్, సారయ్య, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు సరికాదు



సమావేశంలో మాట్లాడుతున్న సమ్మయ్య

మల్హర్: పెద్దపల్లి జిల్లా మంథని సివిల్ ఆస్పత్రిలో కాంట్రాక్ట్ వర్కర్‌గా పనిచేస్తున్న పూర్ణిమపై ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజశేఖర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయగిరి సమ్మయ్య అన్నారు. మండలంలోని కొయ్యూరులో ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమ్మయ్య మాట్లాడారు. నాయీ బ్రాహ్మణ కులానికి చెందిన పూర్ణిమ సివిల్ ఆస్పత్రిలో కాంట్రాక్ట వర్కర్‌గా పనిచేస్తుదన్నారు. కాగా, స్వాత్రంత్ర్య దినోత్సవ వేడుకలు ముగిసిన అనంతరం ఆస్పత్రిలో అందరూ ఉద్యోగస్తులు ఉండగా కాంట్రాక్ట్ వర్కర్‌గా పనిచేస్తున్న పూర్ణిమపై అనుచిత వ్యాఖ్యాలు చేశారని ఆరోపించారు. స్వతంత్ర దినోత్సవం రోజే మహిళను అవమానించారని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రాజశేఖర్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నాయీ బ్రాహ్మణ సంఘం మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి, సభ్యులు నరేష్ కుమార్ ఉన్నారు.

'ఐటీడీఏ డీడీ పోచంపై చర్య తీసుకోవాలి'

ఏటూరునాగారం: ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ పోచంపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర నాయకుడు గొప్ప సమ్మరావు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఐటీడీఏ కార్యాలయంలో ఇన్‌వార్డ్‌లో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ బదిలీలు, పదోన్నతులకు సంబంధించిన విషయంలో ఉపాధ్యాయుల సమన్వయ సమావేశం నిర్వహించలేదన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నీ చూపించలేదని తెలిపారు. చూపించిన ఖాళీలను ఆన్లైన్లో పొందుపరచకుండా బ్లాక్ చేశారని దీనివల్ల సీనియార్టీ ఉపాధ్యాయులకు నష్టం జరిగిందన్నారు. బాలికల పాఠశాలలో పనిచేస్తున్న పురుష ఉపాధ్యాయులకు రెండున్నర సంవత్సరాలు సర్వీస్ పూర్తి కాకపోయినా ఆ పోస్టులను క్లియర్ వెకెంట్‌గా చూపించి ప్రస్తుతం పని చేస్తున్న బాలికల పాఠశాల నుంచి మరో బాలికల పాఠశాలకు బలవంతంగా బదిలీ చేశారన్నారు. గిరిజన సంక్షేమ శాఖలో పదోన్నతులు బదిలీలు పారదర్శకంగా నిర్వహించకపోవడం వల్ల ఉపాధ్యాయులకు తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. దీనికి బాధ్యులైన డిప్యూటీ డైరెక్టర్ ఏటూరునాగారం పోచంను క్రమశిక్షణ శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు వెంకటస్వామి, సమ్మయ్య, చెంచయ్య పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు

చిట్యాల: మండలంలోని జూకల్ గ్రామంలోని వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణమాసం రెండవ శనివారం సందర్భంగా భక్తులు అభిషేకాలు, కుంకుమ అర్చన పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ దాత పోలోజు సత్యనారాయణ, ఆలయ కమిటీ అధ్యక్షుడు దొంతి రాంరెడ్డి, అవంచ మొగిలి దంపతులు పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అవంచ శేఖర్, చిదిరాల సమ్మిరెడ్డి, తాటిపల్లి సత్యనారాయణ, నల్ల ధర్మారెడ్డి, కుసుంభ రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న భక్తులు

ముందస్తు రాఖీ వేడుకలు



కాటారం: విద్యార్థులకు రాఖీ కడుతున్న విద్యార్థినులు



రేగొండలో..

చిట్యాల: మండలంలోని పలు పాఠశాలల్లో ఏబీవీపీ ఆధ్వర్యంలో శనివారం ముందస్తుగా రాఖీ వేడుకలు నిర్వహించారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హేమ కార్యాలయ సిబ్బందికి, ఏబీవీపీ నాయకులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ వర్కింగ్ కమిటీ సభ్యుడు వెల్పుల రాజ్‌కుమార్, నాయకులు నగేష్, శశి, తదితరులు పాల్గొన్నారు.

కాటారం: మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్‌లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు శనివారం నిర్వహించారు. విద్యార్థినులు విద్యార్థులకు రాఖీలు కట్టి ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్‌రావు మాట్లాడుతూ.. అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల ఆత్మీయతకు రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జనగామ కార్తీక్‌రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్హర్: మండలంలోని తాడిచర్ల సాయివాణి విద్యానికేతన్ పాఠశాలలో శనివారం ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సంపత్‌రావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థినులు పాఠశాలలోని తోటి విద్యార్థులకు రాఖీలు కట్టారు.

రేగొండ: మండల కేంద్రంలోని వాణి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రజిన్ కుమార్ మాట్లాడుతూ.. అన్నాచెల్లెల్లు, అక్కతమ్ముళ్ల ఆత్మీయ బంధానికి ప్రతిక రాఖీ పండగ అన్నారు.

మొగుళ్లపల్లి: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలను ఆర్ఎస్ఎస్ నాయకులు, ఆయా పాఠశాలల్లో విద్యార్థులు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలచే విద్యార్థులకు రాఖీలు కట్టించారు.



చిట్యాల: తహసీల్దార్ కార్యాలయంలో ఏబీవీపీ నాయకుడికి రాఖీ కడుతున్న తహసీల్దార్ హేమ



మల్హర్‌లో..



మొగుళ్లపల్లిలో..

సౌగంధిక అవార్డుకు ఎంపిక

మల్హర్: మండలంలోని అన్సాన్‌పల్లి గ్రామానికి చెందిన బానోతు రాజు నాయక్ దివ్యల కూతురు అలకానంద కరీంనగర్‌లో ఆర్యాణి సకల కళా వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి నృత్య కళా పోటీలలో కళా నత్యాన్ని ప్రదర్శించింది. కాగా ఈ ప్రదర్శనతో సౌకంధిగా పురస్కర అవార్డుకు ఎంపికైంది. ఇటీవల భరత నాట్యంలో గౌతమి నంది అవార్డు కూడా అందుకుంది. సెప్టెంబర్ 8న కరీంనగర్ ఫిలిం భవన్‌లో నిర్వహించే జాతీయ స్థాయి ప్రదానోత్సవంలో సౌగంధిక పురస్కార అవార్డును అలకనంద అందుకోనుంది. ఈ అవార్డు దక్కడంపై కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

